


# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 2 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8




# చేతులెత్తి మొక్కుతున్నా

# ఆశీర్వదించండి

- ఉమ్మడి రాష్ట్రంలో రూ.500..నేడు రూ.4,016
- తొమ్మిదేండ్లలో ఎనిమిదింతలు పెరుగుదల
- ఏడాదికి పది వేల డాక్టర్లను తయారు చేస్తున్నాం
- తెలంగాణ శత్రువు కిరణ్‌కుమార్‌రెడ్డి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- అర్హులందరికీ పింఛన్ : ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్



హుస్నాబాద్,అక్టోబర్ 1, (మనం న్యూస్): చేతులెత్తి మొక్కుతున్నా...ఈ సారి కూడా బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి మూడో సారి కేసీఆర్‌ను సీఎం చెద్దామంటూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో ఆదివారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డిలతో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ హజరైనారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా దివ్యాంగులకు రూ.4016 పింఛన్ ఇవ్వడం లేదని, పార్లమెంట్ సాక్షిగా బిజేపి ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. బిజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.1000 కి మించి పెన్షన్లు ఇవ్వడం లేదని అది కూడా పర్సంటేజీల ప్రకారం తక్కువ మందికే ఇస్తున్నారని ఆయన

మిగతా 2లో..

## కాంగ్రెస్‌వి కల్లబొల్లి మాటలు...

# బీజేపివి మాయమాటలు

-ఎన్నికలప్పుడే వారికి ప్రజలు గుర్తుకొస్తారు

-నిరంతరం ప్రజల కోసం పరితపించే పార్టీ బిఆర్ఎస్

-మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 01, మనం న్యూస్: ఎన్నికల సమయం రాగానే వానాకాలంలో ఉసిళ్లు వచ్చినట్లుగా కల్లబొల్లి మాటలు చెప్తూ కాంగ్రెస్ పార్టీ, తామేదో చేశామంటూ బీజేపి పార్టీ మాయమాటలు చెప్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తాయని, వారి మాటలను ప్రజలు నమ్మవద్దని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంలో ఆదివారం రోజున ఎంపి ప్రభాకర్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మోతె గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ కాలేరు శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం 95 మంది భూంపల్లికి చెందిన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల సంక్షేమం ఏనాడూ పట్టదని, వారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే పాకులాడడం తప్పితే ప్రతిపక్షాలుగా తమ పాత్ర ఏనాడూ సరిగ్గా నిర్వహించలేదని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్చుకోలేని కాంగ్రెస్ , బీజేపిలు బిఆర్ఎస్‌పై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, నిరంతరం ప్రజల సంక్షేమానికై పాటుపడుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు

మిగతా 2లో..

## క్రమం తప్పకుండా వాకింగ్, రన్నింగ్‌లో పాల్గొనాలి

పోలీస్ కమీషనర్ శ్వేత

7 లో





## ఏడుపాయల్లో కిక్కిరిసిన భక్తజన సందోహం

8 లో


## నిరుద్యోగులను మోసం చేసిండు

యువత జీవితాలతో చెలగాటమాడొద్దు

గ్రూప్ 1 రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యమే

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

5 లో



# బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్



జగదేవ్‌పూర్, అక్టోబర్ 01, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన కురాడపు నర్సింలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చాట్లపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్ బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం మునిగడప సర్పంచ్ బాల్‌లక్ష్మి ఐలయ్యా, మండల బిసి సెల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీను, బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్‌లు కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారి కుటుంబానికి చాట్లపల్లి సర్పంచ్ రాచర్ల నరేష్ వారికి మనోధైర్యం అందించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన సదుపాయాలు అందిస్తామన్నారు. వారి వెంట బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అనిల్, జితేందర్‌రెడ్డి, కృష్ణమూర్తి, నాగయ్యా, నాగరాజు, సతీష్, మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు సహకరించాలి

## మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు



సిద్దిపేట, అక్టోబర్ 01, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట పట్టణ ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు మంజుల అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ తారీక్ ఏక్ గంటా ఏక్ సాత్ ఎన్మాస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, వార్డు కౌన్సిలర్ బందారం శ్రీలత రాజుతో కలిసి ఎర్ర చెరువు కట్టపై నడుస్తూ చెత్తను ఏరి వేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు కృషితో 95 శాతం ఆరుబయట చెత్తలేని పట్టణంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. ప్రజలందరిలో చెత్తపై దినదినమార్పు వచ్చి ఆరుబయట చెత్తలేని పట్టణంగా సిద్దిపేటను తీర్చిదిద్దుకోవడం జరుగుతుందన్నారు. రానున్న బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఎర్ర చెరువులో గుర్రపు డెక్కను తొలగిస్తున్న పద్ధతిని పరిశీలించారు.



# చేతులెత్తి మొక్కుతున్నా ఆశీర్వదించండి

మొదటి పేజీ తరువాయి..

పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఆరు లక్షల మందికి, ఒక్క హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 11,800 మంది దివ్యాంగులకు నెలకు రూ.4016 చొప్పున సుమారు రూ.5 కోట్లు ఒక్క హుస్నాబాద్‌కే వస్తున్నాయంటే ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు రూ.500 పింఛన్ ఇస్తే కేసీఆర్ సీఎం అయ్యాక రూ.1516 తర్వాత రూ.2016 ఇటీవల దివ్యాంగులకు రూ.4016లు చేసాడని ఆయన కొనియాడారు. గడిచిన ప్రభుత్వాల హయంలో వివక్షకు గురైన వికలాంగులకు తెలంగాణ రాష్ట్రంలో ఆత్మగౌరవంతో, ఆత్మనిబ్బరంతో ఉండే విధంగా కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్, గృహలక్ష్మి పథకాలలో వికలాంగులకు ఐదు శాతం కేటాయించడం జరిగిందన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఛైర్మన్ చొరవతోనే గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5 శాతం కేటాయించడం జరిగిందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మీ ప్రాంత ప్రజలు చీకటిలో ఉంటరాని నాడు కిరణ్‌కుమార్ రెడ్డి ఎద్దేవా చేసారని ఆయన గుర్తు చేసారు. కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పారని కానీ నేడు 25 వేల మెగావాట్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ తెలంగాణలో 24 గంటల కరెంటును ప్రజలకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు కట్టి 8 టిఎమ్‌సిలు నీళ్లు ఉండేటట్లు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కృషి చేసారని ఆయన కొనియాడారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో వైద్యులు లేక ఇబ్బందులు పడేవారని నేడు తెలంగాణలో ఏడాదికి 10 వేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలివడం, రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేసారు. ఆనంతరం రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్లు పెంచిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఉమ్మడి రాష్ట్రంలో చాలి చాలని పెన్షన్లు, ఏదైనా సందర్భం ఉంటే





తప్ప ఇవ్వని పరికరాలు కానీ మన ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ సీఎం అయ్యాక వికలాంగులను తల ఎత్తుకుని జీవనం సాగేటట్లు చేసి బ్రతుకు మీద ఆశ కల్పించారన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల్లో ఒక్క దివ్యంగుల పెన్షనులకే రూ.10,310 కోట్లకు పైగా ఖర్చు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్, హన్మకొండ జడ్పీ ఛైర్మన్ సుధీర్‌కుమార్, జడ్పీ వైస్ ఛైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజిత, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, వికలాంగుల నాయకులు శీలం రాజిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పద్మ, సంపత్, శ్రీనివాస్, సత్యం, వెంకటేశ్, సరిత, నవీన్, తదితరులున్నారు.

### అర్హులందరికీ పింఛన్..........

### ఎమ్మెల్యే సతీశ్ కుమార్

హుస్నాబాద్ నియోజకవర్గంలో అర్హులందరికీ పింఛన్ వచ్చేలా కృషి చేస్తానాని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ స్పష్టం చేసారు. రాష్ట్రంలోనే హుస్నాబాద్ నియోజకవర్గంలో వికలాంగుల సంఖ్య ఎక్కువగా ఉందని అర్హులందరికీ సంక్షేమ పథకాలు వచ్చేలా కృషి చేస్తున్నాని ఆయన అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉన్నా ఆయా జిల్లాల అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా సదరం క్యాంపులు నిర్వహించి అర్హులందరికీ వికలాంగులకు సర్టిఫికేట్లు వచ్చేలా చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని క్యాంపులు నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న వికలాంగులకు ప్రతినిత్యం అండగా ఉంటున్నానని ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించి ఆహ్వానించడం పట్ల వికలాంగులకు, లబ్ధిదారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. రాబోయే ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో మీ బిడ్డను అయిన నన్ను మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్‌వి కల్లబొల్లి మాటలు... బీజేపివి మాయమాటలు

మొదటి పేజీ తరువాయి..

నిర్మించి ప్రతి ఒక్కరికి గూడు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో నాయిబ్రాహ్మణ, పద్మశాలి భవనాలతోపాటు ఆయా కుల సంఘాలకు ప్రత్యేక భవనాలు నిర్మిస్తూ కుల సంఘాలకు ఆత్మగౌరవానికి ప్రతీకగా భవనాలు నిర్మించడం జరుగుతుం దన్నారు. మన ఊరు మన బడి ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన వసతులు సమకూర్చడం జరుగుతుందన్నారు. ఇవన్నీ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బిఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, అయినా ప్రజలు వారి కుయుక్తులను గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో అబద్ధాలతో గద్దెనెక్కిన బీజేపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రిగా నిలుస్తారని, ఆయన సారథ్యంతో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, ఎస్సీ ఎస్టీ కమీషన్





ఛైర్మన్ బక్కి వెంకటయ్యా, ఎంపిపి సాయిలు, జెడ్పీటిసి లక్ష్మి, సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, బోరెం రాజేశ్వర్, ఉప సర్పంచ్ నర్మెట మానస రంజిత్, ప్రభాకర్, నాయకులు రమేష్, జెన్నారెడ్డి, లింగం, సిద్రమైన చంద్రం, కమ్మరి రవి కుమార్, రామస్వామి, భూపాల్, అశోక్, బోరెం యాదయ్యా, గుంటి రమేష్, నరేందర్‌రెడ్డి, మురళి, చల్మెడ నర్సింలుతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, అక్టోబర్ 01, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ పేద ప్రజలకు పెన్నిధిగా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నిలుస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల బ(రెంకల లక్ష్మి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు తుక్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి ఆదివారం బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు బ(రెంకల స్వామి, ఉపాధ్యక్షులు జహంగీర్, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు చిక్కుడు గోపాల్, బూత్ అధ్యక్షులు దూలం నర్సా గౌడ్, యూత్ అధ్యక్షులు బోయిన స్వామి,నర్సింలు, కర్నాకర్, రాయమల్లు లచ్చాగౌడ్, యాదయ్య, భాస్కర్, తుక్కాపూర్ గ్రామ సోషల్ మీడియా చిక్కుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గ వ్యాప్తంగా సత్యాగ్రహ దీక్ష

### కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, అక్టోబర్ 01, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం గ్రామాల్లో ఎటు చూసినా విచ్చలవిడిగా బెల్టుషాపులు తెరిచి పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలు ఛిద్రం చేస్తున్న సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలనను నిరసిస్తూ గాంధీ జయంతి సందర్భంగా నేడు దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బంగారు తెలంగాణలో క్వాటర్ సీసా దొరకడానికి పగలు రాత్రి తేడా లేదని, బెల్టు షాపులకు తలుపులు బార్లా తెరిచి ఉంచుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో మద్యానికి బానిసైన వ్యసనపరుల మహిళల తాళిబొట్టు అమ్ముకునే పరిస్థితి నెలకొందన్నారు. ఇదేనా సీఎం కేసీఆర్ చెప్పిన బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. ప్రజల బతుకులను మద్యం మత్తులో చిత్తు చేస్తున్న గులాబీ చీడను వదిలించడానికి గాంధీజీ పోరాట స్ఫూర్తితో గాంధీ జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నామన్నారు. కావున గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్ద ఎత్తున హాజరై దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాబోయే ఎన్నికల్లో దుబ్బాకలో కాషాయ జెండా ఎగరడం ఖాయం



దౌల్తాబాద్, అక్టోబర్ 01, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని మహ్మద్ షాపూర్ బీజేపి గ్రామ కమిటీ అధ్యక్షులు కావేటి బాబు, మండల నాయకులు రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు పట్టుదల ఎంతో గొప్పదని, నరేంద్రమోదీ అడుగుజాడల్లో నడుస్తూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కలిసికట్టుగా ముందుకు నడవాలన్నారు. గ్రామంలో బీజేపికి మద్ధతులో పార్టీలోకి చేరడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామస్వామి గౌడ్, బీజేపి గ్రామ కమిటీ అధ్యక్షులు బాబు మోహన్, స్వామి, నవీన్, మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రశాంత్, అనిల్ కర్ణాకర్, సతీష్‌రెడ్డి, సంజీవరెడ్డి, స్వామి, సతీష్, భూపాల్, బాబు పాల్గొన్నారు.




## రైతులు విత్తనాలు ఉత్పత్తి చేసే స్థాయికి ఎదగాలి

### ఏకలవ్య సిఈఓ మధుకర్

తొగుట, అక్టోబర్ 01, మనం న్యూస్ః రైతులు తమకు కావాల్సిన వ్యవసాయ విత్తనాలను తామే ఉత్పత్తి చేసుకనే స్థాయికి ఎదగాలని ఏకలవ్య ఫౌండేషన్ సిఈఓ మధుకర్ పిలుపునిచ్చారు. తొగుట మండలం వెంకట్రావుపేటలో ఆదివారం తొగుట రైతు ఉత్పత్తిదారుల సంస్థ మహాసభ సమావేశాన్ని ఛైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన రైతు శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యత్వం పెంచుకొని ముందుకు సాగాలన్నారు. రైతులు పండించిన పంటలను వారే స్వయంగా మార్కెటింగ్ చేసే స్థాయికి చేరుకోవాలన్నారు. 24 గంటల కరెంటు, సాగునీటి కల్పన, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో రైతుల దశ మారిందన్నారు. సంస్థ ఛైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ రైతులు స్వయం సమృద్ధి కోసం సంస్థ కృషి చేయడం జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు ఎండి కలీమొద్దీన్, గ్రామ ఏఈఓ నవీన్ కుమార్, ఏకలవ్య ట్రస్టీ తిరుపతి గాంధారి యాదవరెడ్డి, రైతుబంధు గ్రామాధ్యక్షులు బండారు స్వామి గౌడ్, ఆత్మ, మార్కెట్ కమిటీ సొసైటీ డైరెక్టర్లు సుతారి రాములు, ఈదురుగల్ల పర్శరాములుతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన



చేర్యాల, అక్టోబర్ 01, మనం న్యూస్ః చేర్యాల మండలంలోని గుర్జకుంట, వేచరేణి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. గుర్జకుంట గ్రామంలో సర్పంచ్ పుర్మ మమత రామ్‌రెడ్డి, సుక్కారెడ్డి గ్రామా అధ్యక్షులు బొమ్మగోని బాలరాజు గౌడ్, సోషల్ మీడియా మెరుగు తిరుపతి, విద్యార్థి విభాగం గ్రామాధ్యక్షులు దర్శనం సురేందర్, గ్రామ యువజన అధ్యక్షులు కరుణాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా వేచరేణిలో రూ.10 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. వాగు బ్రిడ్జి నిర్మాణానికి రూ. 1.96 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవాలో ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్



చేర్యాల, అక్టోబర్ 01, మనం న్యూస్ః చేర్యాల పట్టణంలోని 12వయ వార్డులో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. శానిటేషన్ ప్రోగ్రామ్‌లో అన్ని వార్డుల్లో గంటసేపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ప్రజలు, నాయకులు శానిటేషన్ సిబ్బంది అన్ని వార్డుల్లో పరిశుభ్రం చేశారు. ఏక్ గంట ఏక్ తారీక్ ఏక్ సాత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ అంకుగారి స్వరూపా రాణి, కమీషనర్ రాజేంద్ర కుమార్, మేనేజర్ ప్రభాకర్, వైస్ ఛైర్మన్ నిమ్మ రాజు కుమార్‌రెడ్డి, ఆడెపు నరేందర్, ఆట కనకవ్వ, తుమ్మపల్లి లీల, ముత్యాల తార , పచ్చిమడ్ల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో కొనుగోలు చేసిన లడ్డు గ్రామస్తులకు పంపిణీ



కొమురవెల్లి, అక్టోబర్ 01, మనం న్యూస్ః మండలంలోని కిష్టంపేట గ్రామంలో వినాయక లడ్డూను వేలంపాటలో కైవసం చేసుకొని కష్టంపేట గ్రామస్తులకు ఆదివారం బిఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగు రాజేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ గణేష్ నగర్‌లో వినాయక మండపం వద్ద 67 వేలకు లడ్డును వేలంపాటలో కైవసం చేసుకొని తన గ్రామస్తులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రతి ఇంటికి లడ్డు ప్రసాదాన్ని అందజేసినట్లు తెలిపారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమనపల్లి కరుణాకర్, బొంగు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు

## జివిఆర్ సంస్థ సౌజన్యంతో

## రూ.2.76 కోట్లతో సిసి రోడ్డు నిర్మాణం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 01, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆయా కాలనీల్లో రూ.5.79కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లలో ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, నర్సరీలు, సామాజిక





ప్లాంటేషన్, వైకుంఠధామాలు, మిషన భగీరథ, మంచినీటి కనెక్షన్‌లు వంటివి కేటాయిస్తూ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్కుల్ గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో ప్రభుత్వం అందించే నిధులతోపాటు జివిఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఆయా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ప్రతి కాలనీలో అంతర్గత సిసి రోడ్లతోపాటు కుల, మతాలకు అతీతంగా అన్ని మతాల ప్రార్థన స్థలాల నిర్మాణాలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ముత్తంగి, చిట్కుల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని రహదారులు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, ఎంపిటిసిలు మంజుల శ్రీశైలం, మాధవి నరేందర్‌రెడ్డి, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, చిట్కుల్ గ్రామ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మెరాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లలో గ్రామం సమగ్రాభివృద్ధి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 01, మనం న్యూస్ః అమీన్‌పూర్ మండల పరిధిలోని జానకంపేట గ్రామంలో రూ. 5 కోట్లతో చేపట్టిన నూతన గ్రామపంచాయతీ భవనం, సిసి రోడ్లు, కుల సంఘాల భవనాలు, క్రీడా ప్రాంగణం, మిషన్ భగీరథ, వాటర్ ట్యాంక్, పల్లె ప్రకృతి వనం తదితర అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. జానకంపేట వంటి చిన్న గ్రామపంచాయతీని సైతం ఐదు కోట్లతో అభివృద్ధి చేశామంటే కేవలం సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అది సాధ్యమైందన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే ముదిరాజ్, ఎస్సీ కులస్తుల కోసం కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దేవానందం, జెడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కృష్ణ, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్, మల్లేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



అమీన్‌పూర్, అక్టోబర్ 01, మనం న్యూస్ః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు సాయిరాం నగర్ కాలనీ ఫేజ్ – 2 కాలనీ ముఖ ద్వారాన్ని ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ సాధనకై జర్నలిస్టుల నిరాహార దీక్ష



చేర్యాల, అక్టోబర్ 01, మనం న్యూస్ః చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై చేర్యాల కొమురవెల్లి మద్దూరు, దూళ్మిట్ట మండలాల జర్నలిస్టులు ఆదివారం చేర్యాలలో కొనసాగుతున్న నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నేటికి డివిజన్ సాధన నిరాహార దీక్ష 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాలుగు మండలాల జర్నలిస్టులు రెవెన్యూ డివిజన్ సాధన కొరకై నిరాహార దీక్షలో పాల్గొని వారి మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఎమ్మెల్సీ యాదవరెడ్డి



కొండపాక, అక్టోబర్ 01, మనం న్యూస్ః పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఎలాంటి వ్యాధులు సోకకుండా ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ భారత్ కార్యక్రమంలో భాగంగా కుకునూరుపల్లిలో జరిగిన శ్రమదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛ తా హి భారత్ కార్యక్రమంలో భాగంగా రవీంద్రనగర్, లకుడారం, దుద్దెడ, కుకునూరుపల్లి, కొండపాక, బందారం గ్రామాల్లో ఆదివారం శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ ట్రస్టు ఛైర్మన్ పోల్కంపల్లి నరేందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ రవిందర్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, రుషి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ



కొండపాక, అక్టోబర్ 01, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ అరేందర్, స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ రవిందర్, పిఎన్ఆర్ ట్రస్టు ఛైర్మన్ పోల్కంపల్లి నరేందర్, ఎంపిటిసి సభ్యులు భూములు గౌడ్, మాజీ ఎంపిటిసిలు కనకయ్య, మహేందర్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు సుదర్శన చారి, కుకునూరుపల్లి గ్రామాధ్యక్షులు సిర్జో నర్సింహాచారి, కొక్కొండ లక్ష్మణ్‌చారి, కోల రవిందర్ ఉన్నారు.

# కాంగ్రెస్‌కు డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి రాజీనామా

**-కష్టపడ్డ వారికి పార్టీలో స్థానం లేదని ఆవేదన**

**-డబ్బున్నోళ్లకే సీట్లివ్వడంలో కాంగ్రెస్ మోడల్**

**-ఆవేదనతోనే నా రాజీనామా: కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**



మెదక్, అక్టోబర్ 01, మనం న్యూస్ ప్రతినిధిః మెదక్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అనేక రాజకీయ పరిణామాల మధ్య మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తన అధ్యక్ష పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా పత్రం విడుదల చేశారు. సుమారు గత పదేళ్ల పాటు పార్టీ పటిష్టతకు కష్టపడి పని చేసిన తనలాంటి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదనే విషయం ఈ మధ్య పార్టీలో వరుసగా జరుగుతున్న పరిణామాలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలు, పార్టీ బలోపేతానికి చేసిన త్యాగాలు, కష్టాలు గుర్తించకుండా కేవలం డబ్బు సంచులే ప్రాతిపదికగా జరుగుతున్న పార్టీ టికెట్ల కేటాయింపులపై ప్రతినిత్యం వస్తున్న ఆరోపణలు, వాటి పరిణామాలను చూసి తాను తీవ్రమైన మనోవేదనకు లోనయ్యామన్నారు. అనేక సంవత్సరాల పాటు విస్తృతంగా పార్టీ బలోపేతం కోసం నా శాయశక్తులా కృషి చేసి, అందుకోసం అనేక అక్రమ పోలీస్ కేసులను సైతం ఎదుర్కొని న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నానన్నారు. కానీ జీవితాంతం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తులకు నాయకత్వం అప్పగించడంతో వారి చేతిలో పార్టీ బంధీ అయిందన్నారు. అలాంటి వారి నాయకత్వంలో పార్టీకి మనుగడ లేదని, ప్రజలకు కూడా ఉపయోగం లేదని రాష్ట్రానికి ప్రయోజనం లేదని, కేవలం నోట్ల కట్టలను నమ్ముకునే వారు రేపు రాష్ట్రాన్ని, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని నడిబజారులో నవ్వులపాలు చేయడం ఖాయమన్నారు. గత పదేళ్లుగా పార్టీ అధికారంలో లేకున్నా ప్రజా క్షేత్రంలో ఉంటూ పార్టీ పటిష్టత కోసం పూర్తి అంకితభావంతో పని చేశానన్నారు. కర్నాటక రాష్ట్ర ఎన్నికల తర్వాత రాష్ట్రంలో పార్టీ పుంజుకుంటుందని నా లాంటి అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు భావించారని, కర్ణాటక మోడల్, కాంగ్రెస్ మోడల్ అంటూ హడావిడి చేసిన పార్టీ నాయకత్వం వ్యవహారశైలి ఇప్పుడే అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. కేవలం డబ్బు సంచులు కలిగిన నాయకులకే సీట్లు అప్పగించడం కాంగ్రెస్ మోడల్ అని, ప్రజలు విశ్వసించేలా మార్పులు ఉన్నాయన్నారు. నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలతో సత్సంబంధాలు నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం సాగిస్తున్న నాయకులకు కాకుండా కేవలం డబ్బుల సంచులు ఉన్న నాయకులకు మాత్రమే సీట్లు దక్కాయని తేటతెల్లమైందన్నారు. వీటిపై ఏఐసిసి అధ్యక్షులతోపాటు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ వంటి అగ్ర నాయకులు కూడా మౌనం వహించడం ఎంతో బాధ కలిగించిందన్నారు.

# ఎస్సీ ఉపకుల ఆత్మీయ సభ విజయవంతం చేయాలి

**ఎస్సీ ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లెం ప్రభాకర్ మోచి**



గజ్వేల్, అక్టోబర్ 01, మనం న్యూస్ః ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైర వెంకటేష్ ఆదేశాల మేరకు హైదరాబాద్ పట్టణంలో అక్టోబర్ 4న జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఆదివారం మోచి సంఘం ఉప కులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లెం ప్రభాకర్, ఉమ్మడి మెదక్ జిల్లా కోశాధికారి బైర ప్రభాకర్ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని మోచి సంఘంలో ఆదివారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లెం ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ 57 ఉప కులాలకు అసెంబ్లీలో ఆరు స్థానాలు కేటాయించాలని, దళితబంధులో 40 శాతం కేటాయించాలని గృహలక్ష్మి పథకంలో ఈ ఉపకులాలకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 4న జరిగే బహిరంగ సభకు అంబేద్కర్ మనుమడు ప్రకాశం అంబేద్కర్ కొమురం భీమ్ మనుమడు సోనేరావు భీం రావడం జరుగుతుందన్నారు. కావున ఉప కులాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ మోచి సంఘం అధ్యక్షులు బైరి రవి, వేణుగోపాల్, శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుపతిరెడ్డి రాజీనామా బాధాకరం

**-ఒక కుటుంబంలో ఇద్దరికి టికెట్లు ఉండవు**

**-పాత కార్యకర్తలు అధైర్య పడవద్దు**

**-టిపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**



మెదక్, అక్టోబర్ 01, మనం న్యూస్ః జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం వ్యక్తిగతంగా తనకు బాధను కలిగించిందని టిపిసిసి కాంగ్రెస్ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు. కాంగ్రెస్ అధిష్టానం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తను గుర్తించి దేశానికి మార్గదర్శగా నిలిచిన ఉదయపూర్ డిక్లరేషన్‌ను పాటిస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇంకా ఎవరికి టికెట్లు ఖరారు చేయలేదని, ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబంలో ఇద్దరికి టికెట్లు ఉండవని ఆయన ప్రకటించారు. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తారని, ఆ ప్రకారం నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తాను మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థిని కాగలనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీలోని పాత కార్యకర్తలు విస్మయానికి గురి చేసేలా ఎవరినీ సంప్రదించకుండా సొంత ప్రయోజనాల కోసం ర్యాలీలు చేయడం పార్టీ క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లంఘించడమేనని ఆయన వెల్లడించారు. పార్టీ నియమావళి ప్రకారం ర్యాలీలు నిర్వహించాలని, నియోజకవర్గంలో పిసిసి ప్రతినిధులను సంప్రదించకుండా దండయాత్రలా మెదక్ వచ్చేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను ఆయన తప్పుపట్టారు. ఈ పరిణామాలతో కాంగ్రెస్‌లో గత పదేళ్లుగా పని చేస్తూ అధికార పార్టీ అణిచివేతకు గురైన కార్యకర్తలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందరినీ సంప్రదించి ఒప్పించి మాత్రమే కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు.

# స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బీజేపి నాయకులు



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 01, మనం న్యూస్ః అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపి పార్టీ పాపన్నపేట మండల నాయకులు ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని స్వచ్ఛాంజలి పేరుతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోనిక ఒత్తపల్లిలో నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగన్న గారి మల్లప్ప, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి, బూత్ అధ్యక్షులు బైండ్ల దుర్గయ్య, లింగం, యాదగిరి, బాలరాజు, గోపాల్ పాల్గొన్నారు.

## నేటి జర్నలిస్టుల నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



జగదేవ్‌పూర్, అక్టోబర్ 01, మనం న్యూస్ః దేశంలో మీడియా రక్షణ చట్టం అమలుతోపాటు మీడియా కమీషన్ ఏర్పాటు చేయడం, జర్నలిస్టులకు రైల్వే పాస్‌లు పునరుద్ధరించాలనే డిమాండ్‌తో గాంధీ జయంతి రోజున జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేయనున్నట్లు టియుడబ్ల్యుజే జిల్లా కోశాధికారి డి. కృష్ణ ఆదివారం తెలిపారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఐజేయు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు విజయవతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డివిజన్, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాత్రికేయుల రక్షణ కోసం చట్టాలు కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు.

## మండల వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ



జగదేవ్‌పూర్, అక్టోబర్ 01, మనం న్యూస్ః జగ దేవ్‌పూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామపంచాయతీలు, దేవాలయాలు, ప్రధాన రోడ్లపై స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేశారు. మండల పరిధిలోని దౌలాపూర్, జగదేవ్‌పూర్, చర్లపల్లి, ఇటిక్యాల, మునిగడప, గొల్లపల్లి, ధర్మారం ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు, వివిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు స్వచ్ఛందంగా వారి వారి గ్రామాల్లోని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి నరేష్, చంద్రశేఖర్, మాల్‌లక్ష్మి, పిట్టల రాజు, లక్ష్మి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, హరి ప్రసాద్, వెంకటేష్, విఏ అధ్యక్షురాలు పోచమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, సాంబయ్య, లక్ష్మణ్, చాంద్‌పాషాలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**-జెడ్పిటిసి పంజా విజయ్‌కుమార్**

పాపన్నపేట, అక్టోబర్ 01, మనం న్యూస్ః బీజేపి దళిత మోర్చ మండల ఉపాధ్యక్షులు రామతీర్థంకు చెందిన ఏలియా సతీణి అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న బీజేపి నాయకులు నిజాంపేట జెడ్పిటిసి పంజావిజయ్ కుమార్ వెంటనే స్పందించి వారికి తక్షణ సాయంగా రూ. 5 వేలు ఆర్థికసాయం మండల అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి ద్వారా అందించారు. కాగా వారికి ఆరు నెలల పాప ఉంది. తల్లి మరణించడంతో చిన్నారి ఏడుపు విన్నవ ఇజయ్‌కు జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి మల్లప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వడ్ల సంతోష్‌చారి మాట్లాడుతూ ఒక కుటుంబానికి కష్టం వచ్చిందంటే వెంటనే స్పందించి



నేనున్నానంటూ భరోసా ఇస్తున్న పంజా విజయ్‌కుమార్‌కు మండల శాఖ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, మండల ఉపాధ్యక్షులు బొక్కల నాగేష్, మండల పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గౌస్, రామతీర్థం బూత్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌లు ఉన్నారు.

# బరిలో నిలబెడుతున్నాం... గెలిపిస్తున్నాం

**-అంబేద్కర్ ఆశయాలతో ముందుకు**

**-ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో మహాపాదయాత్ర**

**-భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు**

పటాన్‌చెరు, అక్టోబర్ 01, మనం న్యూస్: పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదా నంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం మహాపాదయాత్ర ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నీలం మధు ముదిరాజ్ పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు పాటుపడుతూ బిసి ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామన్నారు. బిసి బిడ్డ చట్ట సభల్లో గొంతు ఎత్తుతేనే సబ్బండ వర్గాల ప్రజలందరికీ సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. తనను ఎమ్మెల్యేగా చూడాలనే సంకల్పంతో వే లాది సబ్బండ వర్గాల ప్రజలు తనకు మద్దతుగా తరలి రావడం సంతోషంగా ఉందన్నారు. పాదయాత్రను అడ్డుకునేందుకు కొంతమందినేతలు ఎన్ని కుట్రలు చేసినా , పోలీస్ బలగాలతో పాదయాత్రను అడ్డుకోవాలని చూసినా ఆ కుట్రలను చేదించుకొని తరలివచ్చిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. బహుజన నాయకుని ఎదుగుదల జీర్ణించుకోలేక కొందరు నేతలు అణిచివేయడానికి ప్రయత్నం చేస్తున్నరని, ఐకమత్యంతో వారందరికీ తగిన బుద్ధి చెప్తామన్నారు. తన వెంట ఉన్న వేలాది మంది ఒక్కొక్కరు వంద ఓట్ల చొప్పున వేయించి భారీ మెజార్టీతో విజయం సాధిస్తాని నినదించిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, క్రైస్తవ సబ్బండ వర్గాల సత్తా నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్రకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. పాదయాత్రలో ప్రతి గడప తొక్కుతానని, ప్రతి ఒక్కరిని కలిసి మద్ధతు కూడగట్టడంతో పాటు ప్రతి సమస్యను తెలుసుకుంటానని స్పష్టం చేశారు. బహుజనుల హక్కులే ఎజెండాగా సబ్బండ వర్గాల సమస్యల పరిష్కారమే మేనిఫెస్టోగా ముందుకు వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. నియోజకవర్గంలో ప్రజలంతా తనకు దేవళ్లతో సమానమని, తనను మీ ఇంటి బిడ్డగా భావిస్తూ పెద్ద మనసుతో తనను ఆశీర్వదించాలని కోరారు. తనమీద నమ్మకంతో వేలాదిగా తరలించ్చిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.










## క్రమం తప్పకుండా వాకింగ్, రన్నింగ్‌లో పాల్గొనాలి

**-పోలీస్ కమీషనర్ శ్వేత**



సిద్ధిపేట, అక్టోబర్ 01, మనం న్యూస్ ప్రతినిధి: యువతీ యువకులు క్రమం తప్పకుండా వాకింగ్, రన్నింగ్‌లో పాల్గొనాలని సిపి శ్వేత తెలిపారు. ఆదివారం సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటి పరుగు 5కె రన్ ఉచిత శిక్షణను కోమటి చెరువు రూబీ నెక్లెస్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయిస్తే 90 శాతం ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఆరు వారాల పాటు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. వచ్చే సంవత్సరం ఆగస్టు నెలలో హాఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్ 10 వేల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షులు కత్తుల బాపురెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 01, మనం న్యూస్: న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని టియుడబ్ల్యూజే సిద్దిపేట శాఖ పిలుపునిచ్చింది. జాతీయ మీడియా రక్షణ చట్టం ఏర్పాటు, కమీషన్ ఏర్పాటు, అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేంద్రం రైల్వే పాస్‌లు ఇవ్వాలనే ప్రధానమైన డిమాండ్‌లతో నిరసన చేపట్టనున్నారు. ఉదయం 9 గంటలకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రెస్‌క్లబ్ నుండి ర్యాలీగా బయల్దేరి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించనున్నారు.

# మానవత్వమే నిజమైన జీవితం



సిద్దిపేట, అక్టోబర్ 01, మనం న్యూస్ ప్రతినిధి: సమసమాజ స్థాపనే ఇస్లాం ముఖ్య ఉద్దేశమని, ఉలేమాలు తంజీమ్ ఉల్ మసాజిద్ ఇంచార్జ్ అధ్యక్షులు నయ్యర్ పటేల్ అన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని తస్బానే మిలత్ మిలానే సొసైటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ ముస్తాబాద్ చౌరస్తా నుండి ఈద్గా వద్ద ఉన్న దర్గాలో ఈద్గా ఉన్న ప్రాంతం వరకు కొనసాగింది. మత పెద్దలు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త కారణజన్ముడని, ఆయన చూపిన బాటలో నడిస్తే జీవితమంతా సుఖసంతోషాలతో నడుస్తుందన్నారు. సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి, సిఐలు కృష్ణారెడ్డి, రవికుమార్, రామకృష్ణ, చేరాలు, భాను ప్రకాష్‌ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.



# ఏడుపాయల్లో కిక్కిరిసిన భక్తజన సందోహం

మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 01, మనం న్యూస్: తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆదివారం సెలవు దినం కావడం, వినాయక విగ్రహాల నిమజ్జనాలు పూర్తి కావడంతో వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడం వల్ల దేవస్థానం పరిసర ప్రాంతాలు భక్తజనంతో నిండిపోయాయి. భక్తులు మంజీరా నదిలోని ఏడుపాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు, ఒడిబియ్యం, కుంకుమార్చనలు, సమర్పించుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి, ధర్మకర్తలు అన్ని ఏర్పాట్లు చేశారు.





భక్తుల సమస్యలు పరిష్కరిస్తా
పి. మోహన్‌రెడ్డి (ఈ.ఓ.)



ఏడుపాయలకు వచ్చే భక్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈఓ మోహన్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం ''మనం ప్రతినిధితోమాట్లాడుతూ ఏడుపాయలలో తాగునీటి సమస్య, సత్రాల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే కృషితో వందకోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలో ఏడుపాయల మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

## నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

### బిసి మండల కన్వీనర్ బలరాం ముదిరాజ్



గజ్వేల్, అక్టోబర్ 01, మనం న్యూస్: ఈనెల 4వ తేదీన గజ్వేల్‌లో తలపెట్టిన బిసి గర్జన నిరసన ర్యాలీని రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగేలా అంతా హాజరై విజయవంతం చేయాలని బిసి మండల కన్వీనర్, సీనియర్ రిపోర్టర్ బలరాం ముదిరాజ్ అన్నారు. జగదేవ్ పూర్ బిసి ఐక్యవేదిక మండల కన్వీనర్‌గా రిపోర్టర్ బలరాం ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం జగదేవ్‌పూర్ ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో బిసి ఐక్యవేదిక మండల కన్వీనర్ బలరాం ముదిరాజ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ఎదిగే వరకు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో బిసి కమీషన్‌తోపాటు ప్రత్యేకంగా ముదిరాజ్ సంఘం ఆర్థికంగా రాజకీయంగా ఎదిగే విధంగా ఈనెల 4న నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

## సకల హంగులతో వైశ్య ఫంక్షన్ హాల్

### నేడు ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు




సిద్దిపేట రూరల్, అక్టోబర్ 01, మనం న్యూస్: ఆర్యవైశ్య జాతి కోసం మంత్రి హరీష్‌రావు కృషితో సిద్దిపేట పట్టణంలో రాష్ట్రంలోనే తొలి ఏసి వైశ్య ఫంక్షన్ హాల్‌ను నేడు ప్రారంభం కానుంది. రూ. 6.50 కోట్లతో సకల హంగులతో కన్వెన్షన్ హాల్‌ను తలపించేలా ఈ ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే తొలి ఏసి ఫంక్షన్ హాల్ సిద్దిపేటలోనే నిర్మాణం కావడం పట్ల వైశ్య సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. వివిఎస్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ ఉదయం 10:30 గంటలకు వైశ్య సంక్షేమ సమితి కన్వెన్షన్ ప్రారంభం కానుందని తెలిపారు. ఈ ట్రస్టు ద్వారా నిర్వహించే కన్వెన్షన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద ఆర్యవైశ్య వర్గానికి చెందిన వారికి విద్య, వైద్యంలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు.



## మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు అందించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు సందెబోయిన ఎల్లయ్య




గజ్వేల్, అక్టోబర్ 01, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే ఇవ్వాలని ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందెబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దివారంమధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారికి కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గత సంవత్సరం వేతనాలు రూ.2 వేలు పెంచుతూ జిఓ నెంబర్ 8 విడుదల చేయడం జరిగిందని, నేటికీ అమలుకు నోచుకోవడ లేదన్నారు. గత సంవత్సరం నుండి కూరగాయలు, గుడ్ల బిల్లు పూర్తిగా రాలేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటచారి, అంగన్‌వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి బాలలక్ష్మి, నాయకులు బాసయ్య, భాగ్యమ్మ, లక్ష్మి, అమృత యాదమ్మ, రెహానా, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.




## రెండు బైక్‌లు ఢీ..ఒకరి మృతి

### - శవంతో ఆందోళన

### - గ్రామ పెద్దల జోక్యంతో విరమించిన ఆందోళన

హుస్నాబాద్, అక్టోబర్ 1,(మనం న్యూస్): రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన ఘటన పట్టణ శివారులోని రాజరాజేశ్వర కాటన్ మిల్లు వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. గోవర్ధనగిరి గ్రామానికి చెందిన పెండ్యాల ప్రశాంత్ తన భార్య, పిల్లలను అత్త గారింటికి చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి దించేందుకు వెళ్లాడు. తిరిగి స్వగ్రామానికి వెళుతున్నాడు. మార్గమధ్యంలో హన్మకొండ-సిద్దిపేట ప్రధాన రహదారి పై రాజరాజేశ్వర కాటన్ మిల్లు వద్ద నూనే రమేష్ బైక్ పై వస్తుండగా ఇరువురి వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. పెండ్యాల ప్రశాంత్ చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఆయన మరణించారు. పెండ్యాల శ్రీలత పిర్యాదు మేరకు హుస్నాబాద్ సబ్‌ఇన్స్పెక్టర్ తోట మహేశ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుడు పెండ్యాల ప్రశాంత్‌కు భార్య, ఇద్దరు చిన్నారులున్నారు. పెండ్యాల ప్రశాంత్ మృతదేహాన్ని నూనే రమేష్ ఇంటి వద్ద వేసి ఆందోళన చేపట్టారు. నూనే రమేష్‌కు గాయాలయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో ఇంటికి తాళం వేసి ఉండటంతో గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని ఆందోళనను విరమింపజేసారు.

